# ఉద్యోగుల న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- ఏపి జెఏసి అమరావతి డిమాండ్

**కర్నూలు కలెక్టరేట్,మే 14,ప్రభాతవార్త :** ఏపి జెఏసి అమరావతి మూడో దశ ఉద్యమ కార్యక్రమంలో భాగంగా మే 12 నుండి 19వ తేదీ వరకు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల,కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజా ప్రతినిధులను కలిసి తమ





సమస్యలు తెలుపుట కొరకు ఏపి జెఏసి అమరావతి షెడ్యూల్ ప్రకటించిందని కర్నూలు జిల్లా ఏపి జెఏసి చైర్మన్ గిరి కుమార్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,కర్నూలు ఎమె ్మల్యే హాఫీజ్ ఖాన్,కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్‌లను ఆదివారం కలిసి ఉద్యోగుల సమస్యలు వారికి వివరించి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఉదో ్యగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని కోరారు.

ఇందుకు ఎమ్మెల్యేలు స్పందిస్తూ ఇప్పుడున్న ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాత ప్రభుత్వమని అయితే కొన్ని ఆర్థిక సమస్యల వలన కొంతవరకు న్యాయం జరగలేదని మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ల రాష్ట్ర అధ్యక్షులు ఓంకార్ యాదవ్,ఆర్టీసి తరుపున శ్రీనివాసరావు,డ్రైవర్ల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, మరియు అన్ని విభాగాల తరుపున ప్రతినిధులు పాల్గొన్నారు.



## బోటు ప్రమాదంలో ఇద్దరు మృతి

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇద్దరు మహిళల పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని బనగానపల్లెకు ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నూర్జహాన్(35) మృతి చెందింది.దీంతో ఈ సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోగా 11 మంది ప్రాణాలను దక్కించుకున్నారు.ఈ సంఘటనలో హెడ్‌కానిస్టేబుల్ రసూల్ తన కుమార్తెను కోల్పోగా ఆయన సోదరుని కుమార్తె,మరో కుటుంబ సభ్యురాలు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.ఈ సంఘటనలో బోటింగ్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఘటన స్థలానికి నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి,డోన్ డీఎస్పీ శ్రీనివాసులరెడ్డి,కోవెలకుంట్ల సీఐ నారాయణరెడ్డి,ఆర్డీవో వెంకటరెడ్డిలు కలిసి ప్రమాదం జరిగిన బోటును పరిశీలించారు.అనంతరం డీఎస్పీ శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు.అలాగే డ్రైవర్ యొక్క లైసెన్స్,బోటు యొక్క ఫిట్‌నెస్,మేనేజ్‌మెంట్ తీసుకుంటున్న ప్రికాషన్స్‌ను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నాయకులు : అవుకు రిజర్వాయర్‌లోని బోటింగ్‌లో జరిగిన ప్రమాదాన్ని తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు,వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి,జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,అవుకు మండల జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి,వైసీపీ నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

## మాతాత తెలుగుగంగ నిర్మించారు.. నీవు పిల్లకాల్వ అయిన కట్టించావా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి మొమిన్ రసూల్, డా॥జాకీర్‌వుశేన్, బన్నూరు రామలింగా రెడ్డి, రఘుస్వామిరెడ్డి.. వంగాల కృష్ణారెడ్డి, రామా నాయుడు, హిదయత్ అలీఖాన్, సిరివెళ్ల రజాక్,సయ్యద్, భూపాల్‌చౌదరి, ఆదినారా యణరెడ్డి, అమీర్‌హంజా, హుస్సేన్, ఆసార్ నజీర్, ఎజాస్ అహ్మద్,కంచర్ల సురేష్‌రెడ్డి. బోయరేవుల సూర్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, శీలం రమణ తదితరులు పాల్గొన్నారు.





**యువనేత నారాలోకేష్‌ను కలిసిన దివ్యాంగులు :**
యువగళం పాదయాత్ర కార్యక్రమంలో తెదేపా యువనేత నారాలోకేష్‌ను శ్రీశైలం నియోజకరవర్గ దివ్యాంగుల సంక్షేమ నాయకులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. వైయస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయంలో దివా ్యంగుల సమస్యలపై నిర్లక్ష్యవైఖరి చూపుతున్నట్టు తెలిపారు.తెదేపా ప్రభుత్వంలో దివ్యాంగుల సంక్షేమానికి రూ.6500ల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల కార్పోరేషన్‌కు నిధులు మంజూరు చేసి సబ్సిడి రుణాలు అందచేస్తామని తెలిపారు. ఆర్టీసి బస్సుల్లో దివ్యాంగులకు రాయితీలు కల్పిస్తామని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**చాగలమర్రి,మే14,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని ఆర్‌సీఎం ఉన్నత పాఠశాలలో 2003-2004 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థ సమ్మేళనం ఆదివారం జరిగింది. కర్నూలు,కడప,అనంతపురం,హైదరాబాద్,చెనై ్న,బెంగుళూరు తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 60 మంది పూర్వవిద్యార్థులు హాజరయ్యారు.దాదాపు 20సంవత్సరాల తరువాత అందరు కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను ఆనాటి స్నేహాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పూర్వ ప్రధానో పాధ్యాయుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి,అప్పటి ఉపాధ్యాయులైన మౌలాలి, రాజ్‌కుమార్, సునీల్,రమేష్,కృష్ణయ్య,ఉపాధ్యాయేతర సిబ్బంది బాలస్వామి లను శాలువ, పూలమాల లతో సన్మానించారు.మృతి చెందిన పూర్వ ఉపాధ్యాయులు సురేష్ వర్మ,నారాయణమ్మ, చిన్నపురెడ్డి,దస్తగిరిలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పెద్దయ్య, ప్రసన్నకుమార్, రవీంద్ర, టి.ఎన్.మహబూబ్‌బాషా,సురేఖ,నాగమణి,స్వరూప,రఫి,రియాజ్,రమణ,హర్షద్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**దేవనకొండ,మే 14,ప్రభాతవార్త :** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో భక్త యోగాంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపకులు యోగేశ్వరరావు ఆద్వర్యంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, మంగళారతులు,రథోత్సవానికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి రథోత్సవాన్ని ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిట్రవట్టిలో లోపించిన పారిశుద్ధ్యం

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**హాలహర్వి,మే 14,ప్రబాతవార్త :** గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు అటకెక్కాయి. అధికారులు,ఆరోగ్య సిబ్బంది, గ్రామాల గురించి పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో ఎటుచూసినా మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. రోడ్లపై,ఇళ్ల పక్కన నిల్వ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఎస్‌సి కాలనీ,బిసి కాలనీలో రోడ్లపై గ్రామంలో ఏ కాలనీకి వెళ్లినా ఇదే దుస్థితి కనిపిస్తుందని,పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిట్రవట్టి గ్రామంలో పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**పారిశుద్ధ్య పనులు చేపడుతాం :- ఈఓపిఆర్‌డి మల్లికార్జున**
నిట్రవట్టి గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తాం. మండలంలోని ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. నిట్రవట్టి గ్రామంలో సిసి రోడ్డు,డ్రైనేజీ కాలువల నిర్మాణం కోసం నిధులు మంజూరుకు జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరయితే సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

## రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయం

- మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది



**హొళగుంద,మే 14,ప్రబాతవార్త :** రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది అన్నారు. ఆదివారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కన్నడ ప్రజల తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. కర్ణాటక రాష్ట్రంలో 224సీట్లకు గాను 136సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలవడం వాటిలో 14సీట్లు మాలలు గెలవడం సంతోషకరమన్నారు. దళితులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బిజెపి మతోన్మాద పార్టీకి కర్ణాటక దళితులు తగిన బుద్ధి చెప్పారన్నారు. అలాగే రాబోవు ఎన్నికల్లో దేశంలో అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమని జోస్యం చెప్పారు. పేదప్రజలను మోసం చేస్తూ మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేసిన బిజెపి పార్టీకి కర్ణాటక ప్రజలు సరైన గుణపాఠం నేర్పారన్నారు. దళితుల కోసం ఏఒక్క సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టకుండ దళితుల పట్ల వివక్షతను పాటిస్తున్న బిజెపి ప్రభుత్వానికి దళితులు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెబ్బటం వన్నూరప్ప,పెద్దహ్యాట వీరభద్ర,భరత్,వెంకటరాముడు,గ్రామపెద్ద నరసప్ప,శివరామప్ప, లింగప్ప, శేఖర్,నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు ఎన్నికల్లో వాల్మీకులు మేల్కోవాలి

**ఆదోని,మే 14,ప్రబాతవార్త :** రాబోవు 2024ఎన్నికల్లో రాష్ట్రంలో వాల్మీకులు మేల్కొని తిరుగుబాటు చేయాలని బిసి,వాల్మీకి సంఘం తెలుగు రాష్ట్రాల నాయకుడు,టిడిపి లీగల్ సెల్ నాయకులు వీరన్ననాయుడు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో వాల్మీకులు తమ తమ అభ్యర్థులను గెలిపించుకున్నందుకు వాల్మీకి సోదరులు,గెలుపొందిన శాసనసభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కర్ణాటకలో గెలుపొందిన శాసనసభ్యులు ఏపిలో పోటీ చేసే అభ్యర్థులకు అన్ని విధాల సహకారం అందించాలన్నారు. ఏపిలో ప్రధానంగా జనాభా నిష్పత్తి ప్రకారం వాల్మీకులకు ఎమ్మెల్యే,ఎంపి సీట్లు ఇవ్వకుంటే వాల్మీకులు తిరుగుబాటు చేసి తమ ఉనికిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా ఏపిలో టిడిపి పార్టీ కూడా వాల్మీకులకు తగిన స్థాయిలో ఎమ్మెల్యే,ఎంపి సీట్లు కేటాయించాలని ఆయన కోరారు. ఆలూరు అసెంబ్లీ టికెట్టు వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన తనకు కేటాయిస్తే ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపుతానన్నారు. ఆలూరు నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.



## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**తుగ్గలి,మే 14,ప్రబాతవార్త :**
మండల పరిధిలోని శభాష్‌పురం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకల కోసం ఆలయాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. తెల్లవారుజాము నుండే భక్తులు స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆ గ్రామసర్పంచ్ గౌరవ సలహాదారుడు రవితో పాటు మరింత మంది గ్రామపెద్దలు,భక్తులు పండితులచే స్వామి వారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో పలుచోట్ల ఆలయాలు కిక్కిరిసిపోయాయి. ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మండలంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

- హనుమాన్ శోభాయాత్రలో రెపరెపలాడిన కాషాయం



**బేతంచెర్ల,మే14,ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తిశ్రద్ధల నడుమ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నందు అర్చకులు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు,పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు విరివిగా స్వామివారిని దర్శించుకున్నారు.అలాగే మండలంలోని సీతారామాపురం, బుగ్గానిపల్లె, సిమెంట్‌నగర్, శంకరాపురం, ముసలాయిచెరువు తదితర గ్రామాల్లోను శ్రీ ఆంజనేయస్వామి జయంతి వేడుకలను నిర్వహించారు.బేతంచెర్ల పట్టణంలోని విశ్వహిందూ పరిషత్,భజరంగదళ్,వికాస భారతి,సమరసత సేవా ఫౌండేషన్‌లతోపాటు పలు హిందూ,ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3గంటల నుండి అమ్మవారిశాల ఎదురుగా ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నుండి హనుమాన్ శోభాయాత్ర పట్టణంలోని గౌరిపేట,జెండా మసీదు, పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, హనుమాన్‌నగర్, సంజీవనగర్, దుర్గాపేట,బోయపేట, వడ్డెపేట,తాసీల్‌పేట తదితర కాలనీల్లోని పురవీధుల గుండా నిర్వహించారు. హిందూ ధార్మిక సంస్థల పెద్దలు,యువకులు కాషాయ వస్త్రాలతోపాటు కాషాయ పతాకాలను పూని శోభాయాత్రలో పాల్గొనడం జరిగింది.వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగింది.ఆయా కార్యక్రమాల్లో హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు గౌరు హుస్సేన్‌రెడ్డి, పుల్లారెడ్డి,బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి,నాగమోహన్,మారుతీశర్మ,మండ్ల మధుమోహన్‌రెడ్డి, పలువురు యువకులు,హిందు బంధువులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీహనుమాన్ జయంతి వేడుకలు

**నంద్యాల టెక్కె, మే 14, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణంలోని బయటిపేటలో వెలసిన శ్రీ ఆంజనేయ కోదండరామస్వామి దేవస్థానం నందు ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రాతకాలమున 5 గంటల సమయంలో స్వామివారికి విశేష పంచామృతాభిషేకం, పూల అలంకరణ, ఆకు పూజ నైవేద్యం, మహామంగళ హారతి ఇవ్వడం జరిగింది.మధ్యాహ్నం 12 గంటలకు దేవస్థానం మరియు భక్తుల సహకారం వల్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాయంత్రం 5 గంటల నుంచి పట్టణ పురవీధుల గుండ స్వామివారి గ్రామోత్సవం విశేషంగా జరిగింది. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్ చెన్నవెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. పట్టణ ప్రజలు ప్రముఖులు విశేషంగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. కార్య క్రమానికి సహకరించిన పట్టణ ప్రజలకు, స్వామివారి భక్తులకు, పోలీస్‌శాఖవారికి, మీడియా ప్రతినిధులు, విద్యుత్‌శాఖ, పురపాలక సంఘం వారికి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి రామాంజనేయశర్మ, అర్చకులు సుబ్బయ్య శర్మ, విట్టల్ శర్మ, ఆలయ సిబ్బంది అందరికి ధన్యవాదాలు తెలిపారు.





## గ్రంథాలయంలో మదర్‌థెరిస్సా డే

**కొత్తపల్లి,మే 13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరంలో మదర్‌థెరిస్సా డేను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహాణాధికారిణి కౌసల్య చిన్నారులకు మదర్‌థెరిస్సా చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠకులు, చిన్నారులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

**మంత్రాలయం,మే 14,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘన ంగా జరిగాయి.పాతూరులో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు.అక్కడనుండి ఆంజనేయస్వామిని రాఘవేంద్ర సర్కిల్ మీదుగా కొండాపురం ఆంజనేయస్వామి దేవాలయం వరకు మంగళ వాయిద్యాలు,మేళతాళాలు,డప్పు వాయిద్యాలు,కళశాలతో ఊరేగించి మంగళ హారతి,కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించి భక్తులకు దర్శనాభాగ్యం కలిగించారు.తరలివచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు.



## గురువులకు సన్మానం

- రూ.35 వేలు విద్యుత్‌సామాగ్రి విరాళం

**శిరివెళ్ల, మే 14, ప్రభాతవార్తః** మండల కేం ద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1995 నుంచి 2000 విద్యాసం వత ్సరం వరకు విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో అలనాటి తీపి గుర్తులు, జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయులకు ఘనసన్మానం చేశారు. అనంతరం విద్యాబుద్ధులు నేరు ్చకున్న పాఠశాలకు రూ.35 వేలు విలువచేసే విద్యుత్ సామాగ్రిని పాఠశాలకు పూర్వవిద్యార్థులు విరాళంగా అందజేచేశారు. విద్యార్థులుగా విదా ్యబుద్దులు నేర్చుకొని సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదిగిన విద్యార్థులను ఉపాధ్యాయులను సైతం గురువులు అభినందించారు.



## గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి



**పత్తికొండ,మే14,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆదివారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం దగ్గర గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆంజనేయస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ సర ్పంచ్ కొమ్ము దీపిక,డాక్టర్ సుబ్రహ్మణ్యం,మర్చంట్ సంఘం ప్రెసిడెంట్ చిత్రాల చంద్రశేఖర్‌బాబు,గ్రామ పంచాయతీ అధికారులు నాగులాల్,చెన్నయ్యల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తాదులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఆ కాలనీవాసులు,భక్తులు ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి ఆకుపూజా, కుంకుమార్చన, మహామంగళ హారతిలతోపాటు తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.భక్త ఆంజనేయస్వామిని సాయంకాల సమయంలో ఊరు ప్రధాన కూడలిలో ఊరేగింపు నిర్వహించారు. భక్తాంజనేయస్వామికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి టెంకాయలు,పూలదండలు సమర్పించారు. తాము మనస్సులో అనుకున్న కోర్కెలు నెరవేరుతాయని తమ కుటుంబాలు ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు భక్తాంజనేయస్వామిని కోరుకున్నారు.పట్టణంలో జర్నలిస్ట్ కాలనీలో కూడా 19వ వార్డులో తేరు బజారులో పెద్దాంజనేయస్వామి,ప్రధాన వీధుల్లో ఆంజనేయస్వామి భక్తులందరూ హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు పగిడిరాయిలో రాష్ట్ర స్థాయి వృషభ బల ప్రదర్శన

**తుగ్గలి,మే 14,ప్రబాతవార్త :** మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి మహోత్సవం సందర్భంగా నేడు రాష్ట్ర స్థాయి దేశీయ జాతి వృషభరాజుల బలప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ.25వేలు వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథ్‌రెడ్డి,2వ విజేతకు రూ.20వేలు ఎంపిపి ఆదెమ్మ భర్త రంగన్న,3వ విజేతకు రూ.15వేలు సర్పంచ్ సౌజన్య భర్త హనుమంతు,4వ విజేతకు రూ.5,016లు వడ్ల ఆచారిల చేతుల మీదుగా బహుమతులను విజేతలకు అందచేయడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకై 8309006866. 9963318902లను సంప్రదించాలని గ్రామ పెద్దలు కోరారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మద్దికెర,మే 14,ప్రబాతవార్త :** కర్నూలు,అనంతపురం జిల్లాల సరిహద్దున ఉన్న కసాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనారాయణస్వామి రాతి దేవాలయ నిర్మాణం నందు ఆదివారం ఆంజనేయస్వామి జయంతిని పురస్కరించుకుని స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి 8.6అడుగుల ఏకశిలా విగ్రహం,శ్రీ పరుశురామ స్వామి 9.9అడుగుల ఏకశిలా విగ్రహం,శ్రీ గరుడ స్వామి 8.4అడుగుల ఏకశిలా విగ్రహం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేయడమైంది. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ముఖ్యఅతిథిగా గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ నిర్మాణ పనులు చాలా అద్భుతంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నో విశిష్టతలతో గుడి నిర్మాణం జరగడం అందులో భాగంగా ఆదివారం దేవాలయంలో వచ్చే స్వామి వారి విగ్రహాలు భక్తాదులకు సందర్శన కోసం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. ఆ దేవుని ఆశీస్సులు ప్రతి కుటుంబానికి ఉండాలని అలాగే అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం పరశురాముడు మాట్లాడారు. శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి నిత్యాన్నదానం 100రోజుల పండుగ కేక్‌కట్ చేసి భక్తుల సమక్షంలో పెద్దఎత్తున వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ గోపాలుడు,సైకిల్ షాప్ రామకృష్ణ,లక్ష్మీదేవి,శంకరయ య్య,కృష్ణ,నాగేంద్ర, మునీశ్వరప్ప,భీమన్న,భాస్కర్, వెంకటేశ్వర ప్రసాద్,ఓం శాంతి ప్రసాద్,నాగరాజు, శివరత్న,మురళీ,హనుమప్ప, మల్లికార్జునస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై ప్రత్యేక నిఘా



**హాలహర్వి,మే 14,ప్రబాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల్లో బాల్య వివాహాలపై ప్రత్యేక నిఘా ఉంచామని ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేక పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయస్సులోనే పెళ్లిళ్లు చేసి పిల్లల జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లి చేయడం వల్ల మానసికంగా పిల్లలు అనారోగ్యాలకు గురవుతారన్నారు. ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులు పిల్లలను చదివించాలని సూచించారు. ఆడపిల్లలను చదివించడం వల్ల కుటుంబం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. బాల్య వివాహాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సచివాలయ మహిళా పోలీసులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరమన్నారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు,దౌర్జన్యాలు,అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం దిశా చట్టాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మహిళా రక్షణ కోసం దిశ యాప్ కూడా వచ్చిందన్నారు. ఈ యాప్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేస్తే వెంటనే నింధితులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ తమ సెల్‌ఫోన్‌లో దిశాయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సమస్యలను యాప్ ద్వారా పోలీసులకు తెలపాలని కోరారు. అంతేకాకుండ గ్రామాల్లో ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఇంద్రుడు,పోలీసులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలి



**పత్తికొండ,మే 14,ప్రబాతవార్త :** మండలంలో ఫర్టిలైజర్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలని బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు సిసి రంగన్న డిమాండ్ చేశారు. ఆదివారం తేరుబజారులోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి ఫర్టిలైజర్ దుకాణం ముందు ధరల పట్టిక ఏర్పాటు చేయాలన్నారు. బయోమందులు ఫర్టిలైజర్ దుకాణాల్లో విక్రయిస్తున్నారని ఆరోపించారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయించే షాపులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. నకిలీ విత్తనాలు తీసుకుని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కావున అధికారులు ఫర్టిలైజర్ దుకాణాలపై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కమనీయంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం



**దేవనకొండ,మే 14,ప్రబాతవార్త :** మండల పరిధిలోని పొట్లపాడు గ్రామంలో ఆదివారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆంజనేయస్వామి రథోత్సవం కమనీయంగా సాగింది. గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయం అభిషేకాలు,మహామంగళారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం రథోత్సవాన్ని తిలకించడానికి భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. ఈ రథోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ భూపాలుడు తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తిరునాళ్ల కమిటీ అధ్యక్షులు హనుమంతు నాయుడు,క్రాంతినాయుడు,విక్రమ నాయుడు,జనార్ధన్‌రెడ్డి,తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వర్గీకరణ సాధించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం



**వెల్దుర్తి,మే14,ప్రబాతవార్త :** ఎస్సీలను ఎబిసిడిలుగా వర్గీకరణ చేసేదాకా ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య అన్నారు.స్థానిక కార్యాలయంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నాయకంటి గిడ్డయ్య అధ్యక్షతన మండల నాయకులతో కలిసి ఈనెల 18న జరిగే బహిరంగ సభ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ పార్టీ నాలుగో రాజకీయ పార్టీగా ఎదుగుతుందన్నారు.డోన్‌లో జరిగే బహిరంగసభకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు యం.బజారు,మోష,జగ్గల బజారు,రెడ్డిపోగు భాస్కర్,సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం

**నంద్యాల, మే 14, ప్రభాతవార్త:** ప్రజల నంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం పట్టణంలోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సమూన్ ఆదివారం తెలిపారు. స్పందన కార్యక్రమానికి ఉదయం 9.30 గంటలకు జిల్లా అధికారులందరు హాజరు కావాలని కలెక్టరు తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల,నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో కూడ యధాతదంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. స్పందన కార్యక్రమంలో గత వారం నుంచి వినూత్న రీతిలో ప్రత్యేక చర్యలు చేపట్టామని ఇందకు అనుగుణంగా అధికారులు వ్యవహారించాలని ఆయన అదేశించారు.

# హనుమాన్ జయంతి వేడుకలు



**మహానంది, మే 14, ప్రభాతవార్త:** ప్రముఖ క్షేత్ర మైన మహానంది క్షేత్రంలో ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో ప్రతే్యక పూజ కార య్రక్రమాలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని అధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి పాలాభిషేకం, తమలపాకులతో ఆకుపూజ నిర్వహించి వడమాలతో ప్రతే్యక అలంకరించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణి చేశారు. ఈకార క్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రిజర్వాయర్ బోట్ ప్రమాదంలో నంద్యాల టీచర్ మృతి

**నంద్యాల విద్య, మే 14, ప్రభాతవార్త:** అవుకు రిజర్వాయర్ బోట్‌ప్రమాదంలో మరణించిన 13 మందిలో నంద్యాల పట్టణం మున్సిపల్ హైస్కూల్‌లో తెలుగు స్కూల్ అసిస్టెంటుగా పనిచేస్తున్న నూర్జహాన్ మృతిచెందడం ఉపాధ్యాయులను కలిచివేసిందని సంఘాల నాయకులు పేర్కొన్నారు. పాణ్యంమండలంలో మద్దూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంటుగా పనిచేస్తున్న బషీర్ బాష భార్య నూర్జహాన్ బోట్ ప్రమాదంలో మరణించడం ఆ కుటుంబాన్ని కలిచివేసింది.వీరి కుటుంబంలోనే చెందిన ఇద్దరు పిల్లలు కూడ మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ఉపాద్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు వ్యక్తం చేస్తున్నాయి.

# మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు



**హొళగుంద,మే 14,ప్రబాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మద్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి, మల్లికార్జున స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. బళ్లారికి చెందిన మహిళా భక్తురాలు ప్రతి మెట్టుకు బండారు,కుంకుమ అంటిస్తూ గిరిపైకి మోకాళ్లపై ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# తాగునీరు ఫిల్టర్ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలి



**ఆదోని రూరల్,మే 14,ప్రబాతవార్త :** మండల పరిధిలోని పెద్దహరివానం గ్రామంలో తాగునీరు ఫిల్టర్ చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బి తిక్కప్ప మండిపడ్డారు. ఆదివారం పెద్దహరివాణం గ్రామ చెరువును కెవిపిఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దహరివాణం గ్రామంలో తాగునీరు ఫిల్టర్ చేయకుండ వదులుదున్నారని అలాగే బ్లీచింగ్ పౌడర్ కూడా వేయడం లేదని గ్రామస్తులు తెలియజేశారన్నారు. తాగునీరు ఫిల్టర్ చేయకుండ వదలడం వల్ల గ్రామస్తులు రోగాలకు గురవుతారని,అలాగే ప్రజలకు ఐదురోజులకోసారి నీరు వదలడంతో తాగునీరు ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీరు ఫిల్టర్ చేసి,బ్లీచింగ్ పౌడర్ వేసి,రెండ్రోజులకోసారి నీరు వదలాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మన్న,డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షులు అయ్యన్న,నాయకులు అబ్బాసు,కాసీం తదితరులున్నారు.

# సుబ్రమణ్యేశ్వరుడికి రూ.1లక్ష116లు విరాళం



**మద్దికెర,మే 14,ప్రబాతవార్త :** కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోర్కెలు తీర్చే దేవుడు,ఆరోగ్య ప్రధాత కొలిచిన వారికి కొంగుబంగారం,సంతానప్రాప్తి శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయానికి హైదరాబాద్ పట్టణానికి చెందిన రుక్మిణిదేవి త్రిపురేశ్వరరావు శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి శిలా ఆలయ నిర్మాణం కొరకు రూ.1లక్ష116లు ఆలయ నిర్వాహకులు ఎస్ విజయప్రసాద్ యాదవ్‌కు అందచేశారు. దాత త్రిపురేశ్వరరావు మాట్లాడుతూ సుబ్రమణ్యేశ్వర స్వామి వారు ఆరోగ్య ప్రధాత దేవసేనాధిపతి స్వామి వారి ఆలయ నిర్మాణం మద్దికెర గ్రామంలో స్వామి వారి దేవాలయం ఒక క్షేత్రంగా వెలుస్తుందన్నారు. అంతేకాక గ్రామస్తులు,భక్తులు ప్రతిఒక్కరు కూడా స్వామి వారి శిలా ఆలయ నిర్మాణంలో సహాయ,సహకారాలు అందించాలని,సుబ్రమణ్యేశ్వర స్వామి ఆశీర్వాదం ప్రతిఒక్కరి మీద ఉండాలని కోరుకున్నారు.

# జగనన్న విద్యా కానుక కిట్ల పరిశీలన

**వెల్దుర్తి,మే14,ప్రబాతవార్త :** జగనన్న విద్యా కానుక కిట్లను ఆదివారం రాష్ట్ర పరిశీలకులు కె.రవీంద్రబాబు,ఈఈ కర్రెన్న, సుమగ్రశిక్ష ఏపిసి డాక్టర్.కె.వేణుగోపాల్,సిఎంఓ రాజేశ్వరిలు పరిశీలించారు.వెల్దుర్తి మండల స్టాక్ పాయింట్ పరిశీలనలో భాగంగా వారు విద్యార్థుల షూస్ కొలతలను ప్రత్యక్షంగా దగ్గరుండి చూశారు.2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన జగనన్న విద్యాకానుకలు అందరికి సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లామొత్తం ప్రభుత్వ పాఠశాలలో చదివే 2,92955 మంది విద్యారుయలకు జగనన్న విద్యాకానుక కిట్టు మండల స్థాయి స్టాక్ పాయింట్ లకు చేరుతున్నాయన్నారు.ఇప్పటివరకు 14 మండలాలకు యూనిఫారమ్‌లు,18 మండలాలకు షూస్ చేరాయన్నారు.32,640 ఆక్స్‌ఫర్డ్ డిక్షనరలు జిల్లాకు చేరుకున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేస్ చిన్నారుల మేదా శక్తిని పెంచుతుంది



**కోవెలకుంట్ల,మే 14,ప్రబాతవార్త :** చిన్నారులకు చేస్ పోటీలు వారి విజ్ఞానమును అలాగే మేదా శక్తిని మరింత పెంచుతాయని గ్రందాలయ అదికారి బాలతిమ్మారెడ్డి అన్నారు. ఈనెల 8వ తేది నుండి జూన్ 11వరకు వేసవి విజ్ఞాన శిబిరాలు గ్రందాలయాలో నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా సంజామల గ్రందాలయం అదికారి బాలతిమ్మారెడ్డి అదివారము ఉదయం చిన్నారులకు చెర్సు పోటీలు నిర్వహించారు ఈసందర్బముగా అయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్తులు శారీరక శక్తిని పెంచితే చెస్ మేదా శక్తిని మరింత పెంచుతాయని అయన చెప్పారు.

# ఘనంగా కోడుమూరులో మాతృదినోత్సవ వేడుకలు



**కోడుమూరు, మే 14, ప్రభాతవార్త :** స్థానిక స్నేహ ఉద్ధాశ్రమంలో ఆదివారం ఆశ్రమ నిర్వాహకురాలు సుభాషిణి ఆధ్వర్యంలో మాతృమూర్తి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి వచ్చిన వక్తలు ఆశ్రమంలో ఉన్న ఆనాధ వృద్దులను కలిసిన వారితో మాతృమూర్తి ఆవశ్యకతను గుర్తించి వారితో మాట మంతి చేశారు. అలాగే మాతృమూర్తులను గౌరవించి సన్మానం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వక్తలంతా మాతృమూర్తి ఆవశ్యకతను గురించి వివరించారు. బాల్యం నుంచి పిల్లల భవిష్యత్‌కు మూలం ఒక మాతృమూర్తి అని, అంతటి విశిష్టత మైన స్థానం ఉన్న మాతృమూర్తులు ప్రతి ఒక్కరూ గౌరవించాలని, అమ్మను స్థాయిని గుర్తించని వారు భవిష్యత్‌లో రాణించ లేరని వక్తలు ఉద్భోదించారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి చైర్మన్ డాకర్ట షాకీర్ భాష,రాము డు,క్రిష్ణమూర్తి,జయరాం,ఉషనప్ప,జయ్యన్నలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్‌కు ఎంపికైన విద్యార్థిని



**మద్దికెర,మే 14,ప్రబాతవార్త :** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆద్వర్యంలో అండర్-15,19,23 సీనియర్స్ బాలికల రాష్ట్రస్థాయి క్రికెట్ ఎంపిక పోటీల్లో శ్రీ విద్యాసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎం మనీషా సుల్తానా అండర్-15బౌలర్స్ విభాగంలో సెలెక్ట్ కావడం జరిగిందని విద్యాసాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ యజ్ఞం వెంకట్‌మాధవ్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ కావడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. అలాగే పదో తరగతి ఫలితాల్లో కూడా ఉత్తమ ఫలితాలు రావడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని హెడ్‌మాస్టర్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు అభినందించారు.

# 38వ సద్గురు స్వాముల పుణ్యారాధన

**మద్దికెర,మే 14,ప్రబాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో కసాపురం రోడ్డులో వెలసిన శ్రీశ్రీ సద్గురు గౌరయ్య అన్నపూర్ణ అతివర్ణ ఆశ్రమం నందు 38వ సద్గురు గౌరవ స్వాముల పుణ్యారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి గురుపూజ,భగవద్గీత,పారాయణం,మహాత్ముల ఉపన్యాసాలు సాయంత్రం చాయాచిత్ర పల్లకి ఊరేగింపు రాత్రి మద్దికెర,మొలగవల్లి,జొలాపురం గ్రామాల వారిచే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వెంకటదాసు స్వాముల వారు తెలిపారు.

# ఘనంగా గంగమ్మ జాతర



**ఉయ్యలవాడ, మే 14, ప్రభాతవార్త:** మండలంలోని ఆర్ పాంపల్లె గ్రామంలో గంగమ్మజాతర ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. శనివారం అర్ధరాత్రి నుంచి అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అభరణాలతో అలంకరించి చీరె, పసుపు, కుంకుమ, బోనాలతో గ్రామస్థులు మంగళవాయిద్యాలతో తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రతే ్యక పూజలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రానాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఇరిగెల రాంపుల్లారెడ్డి,మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ, బిజెపి నాయకులు భూమా కిశోర్‌రెడ్డి, నంద్యాల టిడిపి నాయకులు ఎవి సుబ్బారెడ్డితో పాటు మండల పరిధిలోని వివిధ రాజకీయపార్టీలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో భక్తులు గ్రామానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి ప్రజా ప్రతినిదులు వచ్చిన సందర్భంగా గ్రామ సర్పంచ్ చాబోలు లక్ష్మీదేవి, కపరం శ్రీనివాసరెడ్డి, కందుల వెంకటసుబ్బారెడ్డి, మద్దూరు రామకృష్ణారెడ్డి, గ్రామస్థులు వారికి స్వాగతం పలికి సన్మానించి ఘనంగా వారిని సత్కరించారు. జాతర సందర్భంగా ఆళ్లగడ్డ డిఎస్పి వెంకటరామయ్య అధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

## -టిడిపి యువ నాయకులు లాయర్ కృష్ణారెడ్డి



**బండిఆత్మకూరు, మే 14, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని మండల యువ నాయకుడు లాయర్ కృష్ణారెడ్డి అన్నారు. ఈసందర్భంగా వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ యువగళం పాదయాత్ర 99 రోజులు పూర్తిచేసుకొని 100వ రోజు బండిఆత్మకూరు మండలంలోని పెద్ద దేవులాపురం గ్రామానికి వస్తున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రను మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రైతుల సమస్యలను నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని మండలంలోని రైతులు సంతజూటూరు గ్రామానికి రావాలని రైతుల సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, ముమ్మడి నాగేంద్రారెడ్డి,వెంగల్‌రెడ్డి పేట శ్రీనివాసులు, చాంద్‌బాష, వేణు, సాయిబాబారెడ్డి, ఏ కోడూరు సుబ్బారెడ్డి, శ్రీశైలం వాల్మీకీ సాధికారత కమిటీ అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ బోర్డు అనుమతిలేని కళాశాల్లో విద్యార్థులను చేర్చవద్దు

## - ఎమ్మిగనూరులోని జీనియస్ గ్లోబల్ జూనియర్ కళాశాలకు అనుమతిలేదు

**నంద్యాల విద్య, మే 14, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇంటర్మీడియట్ కోర్సులో 2023-24 సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభం అవుతున్నాయి. బోర్డు అనుమతి లేని కళాశాలల్లో విద్యార్థులను చేర్చితే ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని జిల్లా ఆర్ఐఓ గురువయ్యశెట్టి ఆదివారం తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఎమ్మిగనూరు పట్టణంలోని జీనియస్ గ్లోబల్ జూనియర్ కళాశాల పేరుతో కళాశాల ప్రారంభించారు. ఆ కళాశాలకు ఇంటర్ బోర్డు నుంచి ఎటువంటి అనుమతి లేదని తల్లిదండ్రులు ఆ కళాశాలల్లో పిల్లలను అడ్మిషన్ చేయకూడదని ఆయన తెలిపారు. ఈవిద్యాసంవత్సరానికి 15వ తేది నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించిందన్నారు. అడ్మిషన్ ప్రక్రియలో రిజర్వేషన్ విధానం పాటించాలని బోర్డు అదేశాలు ఉల్లంఘించకూడదని ఆయన తెలిపారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, బిసిలకు 29 శాతం, సిడబ్లుఎస్ఎన్ విద్యార్థులకు 3 శాతం, ఎన్‌సిసి స్పోర్ట్స్‌లకు 5 శాతం మాజీ సైనిక ఉద్యోగులకు 3 శాతం, ఈడబ్ల్యుఎస్ వారికి 10 శాతం రిజర్వేషన్లు ప్రకారం అడ్మిషన్లు ఉండాలన్నారు. అడ్మిషన్ రిజిష్టర్‌లలో ప్రిన్సిపాల్స్ విద్యార్థి తండ్రిపేరుతో పాటు తల్లిపేరును కూడ రికార్డులో నమోదుచేయాలని ప్రభుత్వ నిబంధనలు ఉల్లఘించినచో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం



**నందవరం, మే 14, ప్రభాతవార్త:** గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైన సంఘటన ఆదివారం మండల పరిధిలోని నాగులదిన్నెలో చోటుచేసుకుంది. వివరాలు నాగులదిన్నె బ్రిడ్జి పక్కన శవం ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఎమ్మిగనూరు రూరల్ సిఐ మోహన్‌రెడ్డి, నందవరం ఎస్ఐ చేరుకొని శవాన్ని పరిశీలించారు. మృతుడి వయసు 25 నుంచి 30 సంవత్సరాలు ఉంటుందని నీలి బనియన్ ధరించారని కుడిచేతికి జై భజరంగ్‌దళ్ అరంజ్ రంగులో బ్యాండేజ్, ఎడమచేతికి కడియం, గొంతులో ఎర్రరంగు దారం, ఆంజనేయస్వామి బిళ్ళ ఉన్నాయన్నారు. మృతుడు హిందువుగా భావిస్తున్నామని తెలిపారు. ఏవరైనా గుర్తుపడితే ఈనంబర్లకు 9121101146, 9121101150కు ఫోన్‌చేయాలని సిఐ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

# చీటింగ్ చక్రపాణి అంటూ వ్యాఖ్యాలు సబబు కాదు

## - లోకేష్. డాఫర్ లోకేష్, పాపర్ లోకేష్ - లోకేష్‌కు రిటర్న్‌గిఫ్ట్ ఇస్తా



**నంద్యాల క్రైం, మే 14, ప్రభాతవార్త:** చీటింగ్ చక్రపాణి రెడ్డి అంటూ నారా లోకేష్ వ్యాఖ్యాలు చేయడం సబబు కాదని శ్రీశైలం నియోజకవర్గ ఎమె ్మల్యే శిలా ్ప చక్రపాణిరెడ్డి అన్నారు. పద్మావతీనగర్‌లోని ఎమ్మెల్యే శిల్పా కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. యువగళం పాదయాత్ర సభలో నారా లోకేష్ చీటింగ్ చక్రపాణి అంటూ నిరాధారమైన వాటిని తనను బాధ్యుని చేసి అసత్య అరోపణలు చేస్తే చుస్తు ఊరుకునేది లేదని లోకేష్‌కు రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వక తప్పదని పేర్కొన్నారు. నేటి నుంచి లోపర్ లోకేష్, డాఫర్ లోకేష్, పాపర్ లోకేష్ అని పిలుస్తున్నారని పేర్కొన్నారు. తాను చంద్రబాబు స్కూల్‌లో 6 సంవత్సరాలు పాఠాలు నేర్చుకున్నానని రెండుసార్లు టిడిపి జిల్లా అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా ఉన్నానని తనపై వ్యాఖ్యాలు చేయడం సరైన పద్దతి కాదని లోకేష్ చెప్పాలని సూటిగా ప్రశి ంచారు. వర్ధన్‌బా ్యంకు ప్రారంభోత్సవానికి పిలిస్తే వెళ్లానని జరిగిన మోసానికి తనకు ఎటువంటి సమయం లేదని స్పష్టం చేశారు. దీనిపై పోలీసు అధికారులు దర్యాప్తుచేసి వాటి వివరాలు వెల్లడించారు. అలాగే తనపై స్థానిక టిడిపి నాయకులు బుడ్డారాజశేఖర్‌రెడ్డి ఏదిచెపితే అది మాట్లాడడం, అరోపణలు చేయడం ఎంతవరకు సరైందో చెప్పాలని ప్రశ్నించారు. తన హయాంలో శ్రీశైలం నియోజకవర్గం ఎంత అభివృద్ది చెందిందో స ్పష్టంగా అందరికి తెలుసన్నారు. తాను కానీ, తన తోటి నాయకులు కానీ ఎక్కడైనా అవినీతికి పాల్పడితే అధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. అనవసరమైన అరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. చంద్రబాబు ఒక అబద్దాల కోరు అని లక్షల కోట్లు జగన్‌మోహన్‌రెడ్డి తిన్నారని ప్రచారం చేయాలని తమకు అనాడు జరిగిన మీటింగ్ చెప్పారు. ఇటువంటి మోసపు నాయకుల మాటలు ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. 23 మంది ఎమ్మెల్యేలను కొన్న పార్టీ కాదా అని ప్రశించారు. రూ.18 కోట్ల రూపాయలకు అమ్ముడుపోయిన బుడ్డా తన గురించి అసత్యాలు చెపి ్ప లోకేష్‌తో పలికించడం హస్యాస్పదంగా ఉందన్నారు. చక్రపాణిరెడ్డి ఒక క్లారిటి ఉన్న నాయకుడని తృణపాయంగా ఎమ్మెల్సీ పదవిని త్యాగం చేశానని గుర్తిచేశారు. ఈసమావేశంలో మహానంది మండల ం ఎంపిపి బుడ్డా యశ్వశనిరెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, మహానంది దేవస్థానం చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు పాలొ ్గన్నారు.

# శ్రీ రాఘవేంద్రస్వామి ఎసన్నిధిలో కర్ణాటక జడ్జి



**మంత్రాలయం, మే 14,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక హపకోర్టు జడ్జి హేమలేఖ ఆదివారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**బనగానపల్లెరూరల్, మే14, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం మరియు మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం, కొండపేట పెద్ద ఆంజనేయస్వామి దేవస్థానం, రవ్వలకొండలోని బాలాంజనేయస్వామి దేవస్థానాల్లో జయంతి వేడుకల కోసం ముస్తాబు చేశారు. ఇందులో భాగంగా తెల్లవారుజామున స్వామివారికి ఆరాధన, పంచామృతాభిషేకం, వస్త్రాలంకరణ, వివిధ రకాల పండ్లు, పూలతో, తమలపాకులతో అలంకరణచేసి శాస్త్రోక్తంగా, వైభవపేతంగా శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలుచేసి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అదే విధంగా మధ్యాహ్నం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కొండపేట పెద్ద ఆంజనేయస్వామి ఆలయంలో ముత్తుకూరు శ్రీనివాసుల అన్నదాన వితరణ : బనగానపల్లె పట్టణంలోని కొండపేటలో వెలసిన శ్రీ పెద్ద ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయ, కాయకార్పుంతో మొకు ్కలు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగానే మండల బీజేపీ నాయకులు ముత్తుకూరు శ్రీనివాసులు ఆయన సతీమణి ప్రమీలాదేవిలు స్వామివారికి ఆకుపూజా, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజా తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ముత్తుకూరు శ్రీనివాసులు దంపతులు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంకాలం అవుకుమెట్ట సమీపంలోని పెద్ద ఆంజనేయస్వామి ఆలయం నుండి పట్టణంలోని ప్రధాన కూడళ్లల్లో మోటర్ సైకిళ్ల పై హనుమాన్ శోభాయాత్రను అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. అలాగే అన్ని ఆలయాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రమాదానికి గురైన బోటు టూరిజం శాఖది కాదు - పర్యాటక అధికారి

**నంద్యాల, మే 14, ప్రభాతవార్త:** అవుకు జలాశంలో ప్రమాదానికి గురైన బోటు ఏపీ టూరిజం శాఖది కాదని జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణ ఆదివారం తెలిపార. అవుకు జలాశంలో ప్రమాదవశాత్తు పడవ బోల్తాపడి 12 మంది గల్లంతు అయ్యారని సంబంధిత బోటు ప్రవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారని టూరిజం శాఖది కాదన్నారు. జలాశంలో బోటు నడిపేందుకు ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్న బోటు ఎటువంటి రెన్యువల్ అనుమతులు రాలేదని తెలిపారు. రెన్యువల్ కాకపోయినా బోటు నడిపి ప్రదామానికి గురయిందన్నారు. కాకినాడకు చెందిన ఏపీ మరైన్బోర్డు అధికారులు బోటును తనిఖీ చేస్తారని తెలిపారు. ప్రతి సంవత్సరం బోటు రెన్యువల్‌కు సంబంధించి బోటుకు అనుమతులు మంజూరు చేయాల్సింది ఉందన్నారు.

# అవుకు రిజర్వాయర్‌లో బోటు బోల్తా

## - ఇద్దరు మృతి,ఒకరు గల్లంతు - ప్రభుత్వాసుపత్రిలో మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే తనయుడు,వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి



**బనగానపల్లె, మే14, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని అవుకు పట్టణం తిమ్మ రాజు జలాశయంలో బోటు బోల్తా పడింది. వివరాల మేరకు కోవెలకుంట్ల సర్కిల్ పోలీస్‌స్టేష న్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రసూల్ వారి కుటుంబ సభ్యులతో కలిసి అవుకు మండలంలోని చెన్నంపల్లెలో ఓ వివాహ కార్య క్రమానికి హాజరయ్యాడు. కాగా రసూల్ కుటుంబ సభ్యులు అవుకు రిజర్వాయర్‌లో బోటింగ్‌లో షికారుకు వెళ్లారు. ఈ బోటింగ్‌లో 12 మంది విహరిస్తుండగా ప్రమాదవశాత్తూ బోటు బోల్తాపడడంతో ముగ్గురు గల్లంతయ్యారు. మరో 10 మందిని అక్కడే ఉన్న స్థానికులు మరో బోటు సహాయంతో వారిని రక్షించారు. ఈ ప్రమాదంలో ఆశాబీ(25) నీటమునిగి అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటన జరిగిన విషయాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, వైసీపీ యువనాయకుడు కాటసాని ఓబుళరెడ్డికి తెలియడంతో బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని మార్చురీలో ఉన్న ఆశాబీ మృతదేహాన్ని పరిశీలించి నివాళులర్పించారు. అనంతరం అవుకు రిజర్వాయర్‌లో ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకున్నారు. అక్కడ జరిగిన సంఘటనను ఎలా జరిగిందని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అలాగే డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి మరియు కోవెలకుంట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డిలతో కలిసి ప్రమాదం జరిగిన టూరిస్ట్ బోటును ఆయన పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కాటసాని ఓబుళరెడ్డి వెంట పాపిరెడ్డి సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

# కోనేటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న భక్తులకు అన్ని శుభములే



**కర్నూలు రూరల్, మే 14, ప్రబాతవార్త :** ఓర్వకల్ మండలంలోని కొమ్మచెరువు కోనేటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న భక్తులకు అన్ని శుభములే జరుగునని వెంకాయపల్లె దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు అన్నారు. ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా కోనేరు ఆంజనేయస్వామి దర్శనార్థం వచ్చిన ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడుకు ఆలయ ప్రధాన పూజారి శ్రీ మధురాజ్, ఆలయ అభివృద్ధి కమిటీ మెంబర్ రమేష్ సాదరంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి, కమిటీ మెంబర్‌లు ఆలయ చరిత్రను తెలియజేశారు. క్రీస్తుశకం 15వ శతాబ్దం కాలంనాటి విజయనగర సామ్రాజ్య చక్రవర్తులు శ్రీ కృష్ణ దేవరాయల రాజ గురువైనటువంటి శ్రీశ్రీ వ్యాసరాయతీర్థులు వారి ఆద్వర్యంలో పంచ హనుమక్షేత్రాలను పంచముఖాల రూపాలతో ఆంజనేయస్వామిలను చుట్టూరా అతి సమీపంగా వివిధ గ్రామాల్లో ఒక్కొక్క ఊరిలో ఒక్కొక్క రూప దర్శనముతో ప్రతిష్ట చేశారని స్థల పురాణాలు చెబుతున్నాయన్నారు. కొమ్మ చెరువు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి రూపం గరుడ రూపమని, కోనేరు ఆంజనేయస్వామి రూపము నరసింహ అవతారమని, హుసేనాపురం గ్రామ సంతో ఉన్నటువంటి ఆంజనేయస్వామి రూపం మర్కట రూపమని, అలాగే కాల్వబుగ్గ గ్రామ వెనకాల ఉన్న పాలకొల్లు గ్రామంలో తలగుండయ్య ఆంజనేయస్వామి రూపము హయగ్రీవరూపమని వారు ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడికి వివరించారు. ఈ ఐదు క్షేత్రాలను పంచహనుమ క్షేత్రాలు అని అంటారని, వీటిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అని ఈ క్షేత్రాలను దర్శించుకుంటే పంచముఖాలతో ఉన్న ఆంజనేయస్వామిని దరి ్శంచుకున్న పుణ్యం కలుగుతుందన్నారు. ఎన్నో శతాబ్దాల రాయల కాలం నాటి పురాతనమైన చరిత్ర కలిగిన ఈ హనుమ క్షేత్రాలు అత్యంత మహిమ కలిగినవని వీటిని దర్శించుకుని పూర్వవైభవం రాజుల కాలంలో ఎలా దీప, దూప, నైవేద్యాలతో నిత్యం కళకళలాడుతుండేది. అదేవిధంగా వీటిని ఆధునీకరించేలాగా భాద్యత భక్తులుగా మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా బేతం కృష్ణుడును శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిరెడ్డి పల్లె రవీంద్రనాథ్‌చౌదరి, సతీమణి లక్ష్మిలు పాల్గొన్నారు.

# సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఉరుకుంద జట్టు విజయకేతనం..



**కోల్మాన్‌పేట(కోసిగి), మే 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోల్మాన్‌పేట గ్రామంలో జరిగిన సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఉరుకుంద టీమ్ విజేతగా నిలిచింది.. ఆదివారం జరిగిన ఫైనల్‌లో ఉరుకుంద, కోల్మాన్‌పేట టీమ్‌ల మధ్య హోరాహోరిగా సాగిన ఫైనల్‌లో ఉరుకుంద జట్టు విజేతగా నిలవగా, ద్వితీయ స్థానంలో కోల్మాన్‌పేట జట్టు సాధించింది.. గెలుపొందిన ఉరుకుంద క్రికెట్ జట్టుకు గ్రామానికి చెందిన యువనాయకులు ఉప్పాలపాటి అర్జున్ మొదటి బహుమతిగా రూ.30 వేల నగదును అందించి వారిని అభినందించారు.. అలాగే రన్నర్‌గా నిలిచిన కోల్మాన్‌పేట జట్టుకు అదే గ్రామానికి చెందిన వలకలదిన్నె కృష్ణ తన వంతుగా రూ.20 వేల నగదును రన్నర్ జట్టుకు అందించారు.. ఈ సమ్మర్‌లో యువకుల్లో ఉన్న క్రీడల సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలను నిర్వహించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు.. క్రికెట్ పోటీల నిర్వహకులు, సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

# ఉరేగింపులో ప్రత్యేక బదోబస్తు నిర్వహించిన డిఎస్‌పి

**ఎమ్మిగనూరు, మే14 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో జై శ్రీరామ్ జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగింది. మండలములోని గుడెకల్, నడవల్లయ్య స్వామి వెండి అలకరణతో కనువిందు చేశారు, బోడబండ తదితర గ్రామాలలో ప్రత్యేకంగా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయలలో భక్తులు కిక్కిరిసిపోయారు. ఉదయ ం నుండి విగ్రహామూర్తికి ప్రత్యేక అలకరణతో అలకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల నడుమ పల్లకి సేవలు నిర్వహించారు. పట్టణంలోని పలు కాలనీలలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్య క్రామాలు చేశారు. ముఖ్యంగా పట్టణంలోని సోగనూరు రోడ్డులోని వజ్ర అభయ అంజేనేయ స్వామి దేవాలయంలో మూడు రోజుల నుండి వేదపడితుల నడుమ ప్రత్యేక పూజలు హోమాలు చేశారు. ఆదివారం అన్నదానం నిర్వహించి ఉత్సవ మూర్తిని ఉరేగింపుగా తీసుకోని పట్టణంలో ప్రదాన రహదారులలో ఉరేగించారు. ఉరేగింపులో ముఖ్యంగా ఒట్టెలు, గోరవ్వయ్యలు నృత్యలు, మేల్లతాళాలలు, బీరప్పడప్పులు, బాణాసంచాలతో ఘనంగా నిర్వహించారు. ఎలాంటి అవచనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బదోబస్తును డిఎస్‌పి సీతారామయ్య నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిఐ మధుసుదన్‌లు, ఎస్ఐలు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో ఉరేగింపులో పాల్గోన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ ఇంటి సరదా సండే మరణమృదంగమ్రోగింది




**కోవెలకుంట్ల, మే 14, ప్రభాతవార్త :** హెడ్ కానిస్టేబుల్ ఇంటి విషాదఛ్ఛాయలు అలుమున్నాయి. సండేరోజు సరదా పోయి మరణమృదంగము అ ఇంట మ్రోగింది. ఒక టీచరు. మృతి చెందగా శాస్త్రవేతగా వస్తుందనుకుంటే శవమై కనిపించింది, అలాగే మరొక యువతి నీట్‌లో ర్యాంకు సాదిస్తుందని కళలు కనిగా రిజర్వాయరు రూపము మృత్యుగంట మ్రోగింది. వివరాలోకి వెళ్లితే కోవెలకుంట్ల యస్‌బి హెడ్ కానిస్టేబుల్ కుటుంబము చెన్నంపల్లెలోనపి తమ బంధువుల వివాహానికి కుటుంబములోని 14 మంది బయలు దేరి వెళ్లారు అయితే అక్కడ సమయం దొరకముతో దగ్గరులో ఉన్న అవుకు జలాశయము చూడాటానికి వెల్లారు అయితే అక్కడ బోటు ప్రయాణము చేయడానికి నిర్ణయించుకుని బోటులో 14 మంది ఎక్కారు అయితే ఒక కిలో మీటరు దూరము వెళ్లేలోగా బోటులోకి నీరు రావడము డ్రైవరు ప్రాణాలు కాపాడుకునేందుకు నీటిల్కోఇ దూకారు దినితో అందరు ప్రాణాలు కాపాడుకునేందు ప్రయత్నించగా బోటు బోల్లా పడింది. దీనితో అందరు జలాశయములో పడ్డారు అయితే కానిస్టేబుల్ అతని అన్న రిస్కు చేసి బోటును యాదాస్థానములోకి తెచ్చి తమ మహిళలను కాపాడుకున్నారు. అయితే అప్పటికే తిరుపతిలో ఎజి యంస్సి చదవుతున్న హసియా(23)నీటిలో మునిగిఊపిరి అడక మృతి చెందింది, అలాగే అలాగే హెడ్ కానిస్టేబుల్ కూతురు సాజిదా(20) నీటిలో గల్లంతు కావడమయు జరిగింది. రిస్కుటీం ఇంకా అమె కోసం గాలిస్తున్నారు. అలాగే కానిస్టేబుల్‌రసూల్‌భాష తమ్ముడి బార్యా నూర్జహాన్(33) కూడా మృతి చెందింది, ప్రమాదము బావిశాస్త్రవేత్త, టీచరు మృతి చెందగా చేత సోక్కపు చేత పట్టుతుందనే వారి ఆశల పల్లకి నీటి మునిగి పోయింది, మొత్తం మీద సరదా సందే హెడ్‌కానిస్టేబుల్ ఇంటి మరణమృదంగము మ్రోగింది.

# నంద్యాల్లో లోకేష్ పాదయాత్ర రూట్‌మ్యాప్ ఖరారు

## - ఈనెల 16 నుంచి 18 వరకు

నంద్యాల విద్య, మే 14, ప్రభాతవార్త: నంద్యాల నియోజకవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర నంద్యాల నియోజకవర్గ పరిధిలో ఈనెల 16.17,18 తేదిల్లో నిర్వహించేందుకు రూట్ మ్యాప్‌ను తయారుచేసినట్లు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తెలిపారు. 16వ తేది నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 9.30 గంటలకు కొత్తపల్లె పంచాయితీ నుంచి బయలుదేరి 10.5కు గ్రామం నుంచి ప్రయాణిస్తారు. అనంతరం కొత్తపల్లె పంచాయితీ పరిధిలోని మధ్యాహ్నం బోజన విడిదిగా ఉంటుంది. 4. గంటలకు కొత్లపల్లె విడిది ప్రాంతం నుంచి బయలుదేరి చెరువుకట్ట కింద వున్న కాపు భవన్‌మీదుగా మూలమఠం దగ్గరకు సుమారు 10.8 కిలోమీటర్ల నడిచి రాత్రి అక్కడ బస చేస్తారు. 17వ తేది బుధవారం ఉదయం 4 గంటలకు మూలమఠం నుంచి బయలుదేరి 4.10 చెరువుకట్ట మీదుగా నంద్యాల పట్టణంలోకి ప్రవేశిస్తారు. ఆత్మకూరు బస్టాండ్ చౌరస్తా మీదుగా జామీయ మసీదు, కాళికామాత దేవాలయం మీదుగా గాంధీచౌక్ చేరుకుంటారు. అనంతరం కల్పానసెంటర్, సాయిబాబా టెంపుల్ శ్రీనివాససెంటర్, రాజ్ థియోటర్ సర్కిల్ మీదుగా పాదయాత్ర ఉంటుంది, రాజ్ థియోటర్ సర్కిల్‌లో పబ్లిక్‌మీటింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం పద్మావతీనగర్ ఆర్చీ, మార్కెట్‌యార్డు, ఎస్‌బిఐ కాలనీ, తహశీల్దార్ కార్యాలయం సాయిబాబానగర్ ఆర్చి మీదుగా గవర ్నమెంటు అసుపత్రి నూనెపల్లె ప్లైఓవర్ బ్రిడ్జి మీదుగా నేషల్‌సీడ్స్ కార్పొరేషన్ రైతునగరం గ్రామంలో యాతం జయచంద్రారెడ్డి ఫంక్షన్‌హాల్ సమీపంలో రాత్రి బస చేయనున్నారు. బుధవారం నాటికి 1300 కిలోమీటర్ల మైలురాయిచేరుకుంటుందన్నారు. మూడవ రోజు 18వ తేది ఉదయం 4 గంటలకు యాతం జయచంద్రారెడ్డి ఫంక్షన్‌హాల్‌మీదుగా కానాల, ఎం చింతకుంట, జూలేపల్లి, పసురపాడు, బనగానపల్లె క్రాస్‌రోడ్డు, పసురపాడు గోడౌన్, తేళ్ళపూరి, సుబ్బరాయుని కొత్తూరు క్రాస్‌రోడ్డు, రాయపాడు మీదుగా యాత్ర కొనసాగి రాయపాడు సమీపాన రాత్రి బస ఏర్పాటు చేస్తున్నట్లు రూట్‌మ్యాప్‌ను ప్రకటించారు. ఈరూట్ మ్యాప్ ప్రకారం టిడిపి కార్యకర్తలు అధిక సంఖ ్యలో పాల్గొనాలన్నారు

# వైభవంగా శ్రీ గిడ్డాంజినేయ స్వామి జయంతి వేడుకలు



**కోడుమూరు, మే 14, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం ఆయా గ్రామాలల్లో వెలసిన శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. శ్రీ ఆంజినేయ స్వామి జయంతి వేడుకలకు ఆయా రాజకీయ పార్టీల నేతలు హజరై స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు గావించారు. కోడుమూరు పట్టణంలో పలు చోట్ల వెలసిన శ్రీ ఆంజినేయ స్వామి ఆలయాలలో కూడా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు జరిగాయి. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆంజినేయ స్వామి సన్నిధిలో జరిగిన శ్రీ మనుమాన్ జయంతి వేడుకల్లో కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ స్వామి సన్నిధిలో విశేషంగా పూజలు గావించారు. అలాగే కోడుమూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి మండలంలోని వెంకటగిరి గ్రామంలో జరిగిన శ్రీ గిడ్డాంజినేయ స్వామి జయంతి ఉత్సవాలకు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. అనంతరం కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అదే విధంగా టీడీపీ జిల్లా యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి శ్రీ గిడ్డాంజినేయ స్వామి ఉత్సవాలకు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామి సన్నిధిలో పూజలు గావించారు. సాయంత్రం జరిగిన శ్రీ స్వామి రథోత్సవ వేడుకల్లో కోట్ల రాఘవేంద్రారెడ్డి పాలొ ్గన్నారు. రథోత్సవ వేడుకలకు ముందు ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు కోట్ల రాఘవేంద్రారెడ్డితో ఉత్సవ మూర్తులను రథోత్సవం దగ్గరకు తీసుకువచ్చారు. ఈ రథోత్సవ వేడుకలకు ఆయా గ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలి వచ్చి స్వామి వేడుకలను తిలకించారు. ఈ వేడుకలలో స్వామి భక్త మండలి సభ్యులు వెంకటరెడ్డి, వెంకటరాముడు, ఎల్లప్ప, తిమ్మారెడ్డి, కోడుమూరు టీడీపీ నాయకులు మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.